గోలకొండ పత్రిక

1-3550

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర పుష్య బ॥ ౧౪ శనివారము (౨౧ జనవరి ౧౯౨౮) } సంచిక ౭౦

భారతీయ వివాహ విధానము

అనుముల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఈశ్వరుడు, జననమరణ దుఃఖకాల ప్రవిష్ట మానవులైన యీ ప్రాణులకెల్ల, ద్వంద్వజములుగను, ద్వంద్వరూపములుగను, అనుకూల ప్రతికూల సాన్నిధ్యములుగను, తృప్తి [illegible] ప్రీతికములుగను, [illegible] విఘ్నములుగను, మదనపరవశములుగను, సృజించియున్నాడు. అందు స్త్రీత్వ పురుషత్వ ధర్మ విశిష్టమైన యీ ద్వంద్వము, పరస్పరాకర్షణ స్వభావమును, పరస్పరోపభోగేచ్ఛా ప్రమోదితమును గను మిందుట యీశ్వరేచ్ఛాధీనమే. ఏలయన

సర్వభూతాంతర్యామియు, సర్వజ్ఞుడునగు పరమాత్మ, చిత్తవికారాత్మకమగు మన్మథుడను సర్వార్థసాధనముగ కల్పించుచే స్త్రీ పురుషుల శరీరాంతఃకరణధర్మ, రతి స్వతంత్రరూపముగా మథించి యుత్తర సృష్టికి నుపాదాన కారణమైన ద్రవ్యవిశేషమును సంగ్రహించుచున్నాడు.

ఇట్టి యీశ్వరేచ్ఛాధీనమైన మహా మథనమున, ప్రాభవభూతులైన స్త్రీ పురుషులు, పరస్పర మార్తిమొందుట సాధ్యము కాదు. తదితర ప్రాణులరీతినే మానవులు సైతము యీశ్వరేచ్ఛనను వర్తింప తప్పదుగాని మానవ ప్రకృతికి పరమేశ్వరోద్దేశ సాధనమునకు ప్రజ్ఞయొకటి యుండుటచేసి తమ్మావరించియున్న [illegible] బాధక [illegible] చేసికొని యుచితమైన నియమబంధముల [illegible] నుచున్నారు.

ఆయినను హీన మానవులకీ ప్రజ్ఞ యల్పము [illegible] ప్రబల ప్రజ్ఞాయుత [illegible] మానవులు [illegible] నున్నారు.

ఇట్లు సముద్రులైనవారు మొదట నియమబంధములు కల్పించుకొని ఆదర్శరూపముగా నవర్తించుచుండ వారి కృత్యములచేతను రంజితులైనట్టియు, వారి ప్రజ్ఞావిశేషమునందు విశ్వాసముకలిగినట్టియు యితర సామాన్య జనులు వారి ననుసరింప నారంభించిరి. ఈ యనుసరణము సదాచారమందురు. మాయను

శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః।
స యత్ప్రమాణం కురుతే, లోకస్తదనువర్తతే॥

అని కృష్ణభగవానుని వచనము.

ఇట్టి సదాచారములలో ముఖ్యమైనది వివాహవిధానము అనగా దాంపత్య నియమము. దీనికి ప్రాచీన ప్రజ్ఞా సద్వృత్తి [illegible] నరుంధతీ వసిష్ఠులాదర్శదంపతులు, వారి దాంపత్యమే సకల జనానువర్తనీయమని సిద్ధాంతము చేయబడినది, కనుకనే యరుంధతీ దర్శనము వివాహములందు కర్తవ్య విధిగా చెప్పబడినది

శ్లో॥ అక్షమాలా వసిష్ఠేన సంయుక్తాధమయోనిజా
సారంగీమందపాలేన, జగామాభ్యర్హణీయతాం॥

అని మనుస్మృతిలో సైతము చెప్పబడినది. అరుంధతీదేవి యొక్క పాతివ్రత్యము భారతీయులయందు సుప్రసిద్ధమై యున్నది

నేడు [illegible]లై, యర్థలోభమున ప్రపంచమును దమవశము చేసికొనుచున్న పాశ్చాత్యులను జూచి వారి యావశ్యకతయు, వారి సాంఘిక నిబంధనల వలననే సమున్నతమైనదని భ్రాంతిజెందిన కొందరు భారతీయులు, తమ ప్రాచీనపు సదాచారములనుల్లంఘించియు, నిరసించియు, [illegible] పవనమును సాధకము చేయుచున్న [illegible] పాశ్చాత్యులవలె [illegible] సంగత్యమని భావించుచున్నారు గాని; వారి యాంతరంగిక, జీవనమును గుర్తించుటలేదు.

ఋషిమార్గప్రవృత్తమైన ప్రాచీన వివాహము ధర్మనిర్ణయము భారతీయులకు, విశ్వాస సంబంధము గాని [illegible] పరకీయము [illegible] నిమిత్తమా ప్రేమను ప్రకటించుట గాదు.

మనకు ధర్మప్రధానమైన యర్థకామములు గావలసినవే గాని, లోభప్రధానమైన యర్థమును అపర తృప్తి ప్రధానమైన కామమును పనికిరావు చూడుడు — ఒక అమెరికా న్యాయాధికారి స్థిరదాంపత్యము, మానవ ప్రకృతికి విరుద్ధము గావున వివాహము పంచవర్షమాత్ర పరిమితముగా నుండవలయునని వచించుచున్నాడట. ఈ యల్పకాల సంభోగమునకు ఫలభూతమైన సంతతిని ప్రభుత్వమువారే పోషింపవలయునట. శిశుపోషణ విషయమున ప్రభుత్వము తల్లిదండ్రులవంటిది గదా!

ఇట్టి యసంగత వ్యవహారముల కల్పించుటకు వారి భోగైక పరత్వము, వసంతుష్ట స్వభావమును మాత్రమే మూలముగదా!

అర్థము నార్జించుట, భోగము ననుభవించుట, ఈ రెండు కృత్యములు మాత్రమే మానవ జీవితము యొక్క పరమ కృత్యములుగా తలంచు జాతికి మనము శరీరదాస్యమునేకాక భావదాస్యమును గూడ జేయుచున్నామా? పాశ్చాత్యుల సంఘ సంస్కరణ [illegible] కార్యములను [illegible] పత్య పద్ధతులను స్త్రీవిద్యాస్వాతంత్ర్యములను మాదు మనకై జూపి, ప్రబోధమునకు కారణములని యూహించుట వట్టి భ్రాంతి. నిజముగా వారి యర్థలోభమును, పరసంపదా లిప్సయు, మాత్రమే యాప్రబోధనమునకు, కారణములు. మన దాస్యమునకు సైతము, మన స్త్రీల విద్యాలోపమును, స్వాతంత్ర్య రాహిత్యమును గారణములని భావించుట వెఱ్ఱితనము.

నిజముగా మన దాస్యమునకు మూలకారణము మన భోగలౌల్యమేకాని వేరొండుకాదు. అర్థలోభ

తొల్యములు మూలములు సంపూర్ణముగా చెదరించియుండ ల మన బాహ్య వృత్తములకు తెలియ బడక యే కూలి పోవును.

మహాత్ముడు విదేశ వస్తుబహిష్కార మావశ్యకమని ఘోషించుచున్నాడు మనము పెడచెవిం బెట్టి తింగములకు? భోగ తొల్యమున నేకదా! విదేశవస్తు బహిష్కార మింత యావశ్యకమా యంతకంటెను విదేశీయ భావ బహిష్కారము పరమావశ్యకమని మాతలంపు

ఇట్లు మన సంఘము నందే లోపములును లేవని కాని, వాని సంస్కరణము నావశ్యకమని కాని, మా తలంపు కాదు. లోపములున్నదియు నిజమే వాని సంస్కరించుటయు నావశ్యకమే అయినను కాకి లే బిల్లిండు నూర్ధ్వ (కత్వసుండి దిగివచ్చిన గ్రాజాదులు [illegible] దీనిని సంస్కరింప వలసినవారు. విద్యా వినయములును గుణదోషజ్ఞతయు, సదాచార పరతయు, సర్వభూత హితత్వమును, లోకానుభవమును, మృగ వాక్యమును స్థిరచిత్తమును గల వయోవృద్ధులు మాత్రమే యందుకు దగినవారు కాక యుతడు సైతము కేవలము స్వబుద్ధి నైనదే యాధారపడి యుండు ప్రవర్తిల్లరాదు

ఏ నియమములగు సంస్కరణ మునకైన తాను తలంచుచున్నాడో, ఆ నియమముల పూర్వోత్తర దశలను నుచిత సాధనముల వలన పరిశోధించి వాని విలువను చక్కగా గుర్తించి, పూర్వ సంస్కర్తల యుద్దేశము సామూలాగ్రముగ గ్రహించి, యందలి గుణదోషములు విచారించి, లోపములున్నయెడ వానిని బాగుపఱుచు నుపాయముల నిశ్చయించి, వానిని తాను దొలుత నాచరించి లోకమునకు మెప్పించి, తరువాత ప్రచారమునకు దేవలని యుండును.

ఇంతటి సర్వభూత హితాభిలాషముతో నెన్ని క్లేశములను సహించి లోకమునకు మహోపకారము చేయగల మహాత్ములిప్పుడు భారతీయుల గురదృష్ట వశమున ప్రాయికముగ జన్మించుటలేదు

పూర్వ పెంచెదలంత నప కృదశలో నున్న కొందఱు యువకులు మాత్రము యౌవన స్వభావ జన్యమైన యస్థిర సంకల్ప వేగముచే నిహముకంటె కొ వ్వాత్మైన యీ మార్గమున నెల్లర నడపింప జూతురు [illegible]ని యది వారి కెన్నటికిని సాధ్యముకాదు

అయినను మన సంఘమునందు కొన్ని లోపము లున్నవనియు, వానిలో వివాహ పద్ధతియొక్కటి యనియు దలంచెడి వారిలో నేనొకడను.

దేశకాల పరిస్థితులను బట్టి సాంఘిక నియమము అప్పుడప్పుడు మారుచుండక తప్పదు. వివాహపద్ధతియు నట్లు మారుట భారతీయులకు క్రొత్త పద్ధతి గాదనియు నాతలంపు. ఈ తలంపుకు బట్టియే స్త్రీ పురుష సంబంధ పద్ధతులు ఏ కాలములయందు నెట్లుండెనో నేనొక చరిత్రము వ్రాయబూనితిని దానివలనయు నీచిన్న వ్యాసములో నిమిడించుట యసంభవము కావున దాని సంగ్రహముకై యిటకు తొందరపడు చున్నాను

మానవ సృష్టియైనది మొదలు వివాహ పద్ధతులెట్లు యుండెనని కొందఱి తలంపు. ఇంకను నిట్లు యుండవలయుననియు వారికోరిక. కాని యిట్టి మాత్రము సత్యముగాదు పూర్వ కాలమున వివాహములేవు. అవి యేర్పడిన పిమ్మటగూడ నిప్పటివలెనె యుండలేదు, దేశకాలముల ననుసరించి యనేక మార్పు లేర్పడినవి. చూడుడు మహాభారతాది పర్వముల పాండురాజు వచనములుగా నేమి వ్రాయబడినదో

శ్లో॥ అనావృతాః కిలపురా స్త్రియ ఆసన్ వరాననే ।
కామచార విహారిణ్యః స్వతంత్రాశ్చారు హాసిని ॥
(౨) తాంశ్చైవధర్మం పౌరాణం తిర్యగ్యోనిగతాః ప్రజాః
అద్యాప్యను విధీయంతే కామక్రోధ వివర్జితాః
(౩) ప్రమాణదృష్టో ధర్మోయం పూజ్యతే చ మహర్షిభిః
ఉత్తరేషు చ రంభోరు కురుష్వద్యాపి పూజ్యతే

తాత్పర్యము:—పూర్వకాలమున స్త్రీలు, తమ పైన పురుషుల యధికార శాసనము లేక, స్వతంత్రలై స్వేచ్ఛాచార విహారిణులై యుండిరి. ఈ పురాతన ధర్మము కామ్యక్రోధ వివర్జితములైన పశ్వాగముల యందిప్పుడును జరుగుచున్నది. ప్రత్యక్ష ప్రమాణ దృష్టమైన యీ ధర్మమును మహాత్ములు గౌరవించుచున్నారు. ఉత్తరకురు దేశముల యందిప్పటికి నదియే ధర్మము నాచరింపబడుచున్నది అని చెప్పెను.

బృహదారణ్యకములో సంతానము కొఱకు ఋతు పురుషుడు ఋతుస్నాతయైన స్త్రీ యొద్ద కుబోయి యామెను సమ్మతింపజేసికొని గర్భాధానము చేయవలసినదిగా చెప్పబడినది. దాని నంగీకరింపని యెడల బలాత్కారముగాని, బలవంతముగాని చేయక ధనాదుల నిచ్చి యీకార్యము దీర్చుకొనవలెననియు గలదు.

ఇట్టి వివాహపద్ధతి నిబంధనము లేర్పడిన యీకాలమున వెలువడిన పద్ధతులు కొన్ని కలవు! చదువుడు!

శ్లో॥ ఋతుస్నాతాంతు యానారీ భర్తారం నోపసర్పతి।
సామృతా నరకం యాతి విధవాచ పునః పునః॥

అని పరాశరస్మృతి యందున్నది. దీనిని బట్టి ఋతుస్నాతయైన స్త్రీకి పరపురుష సంగమము నెడ విధానము నాపుటకు నధికారము లేకపోయె!

పై బృహదారణ్యక వచనములవలన ప్రాచీన కాలపు పురుషులు సంతాన ప్రాప్తికై యే యుపాయము దలచిరి దెలిసినది. ఇట్టిదే మన స్త్రీలకు సంభవించినయెడ వారేమి చేయుచుండిరో తన్నిరోధము నెరపెడు నిబంధనము లెట్లున్నవో అనునది యీ క్రింది ప్రాచీన శ్లోకములవలన దెలిసికొన వచ్చును.

శ్లో॥ ఋతుంస్నాతా యాచమానా యానదాతి పుమాన్ ఋతుం
భ్రూణహత్యాంచ్యతే బ్రహ్మన్ స ఇహబ్రహ్మవాదిభిః॥
అభికామాం స్త్రియం యస్తు గమ్యాం రహసి యాచితః
నోపైతి సబధర్మేషు భ్రూణహేత్యుచ్యతే బుధైః॥

ఋతుస్నాతయైన స్త్రీ తన కోర్కె దీర్పుమని యాచించినను, దానిని త్రోసివేసిన పురుషుడు భ్రూణహత్యా పాతకియని బ్రహ్మవాదులందురు. తన్ను గామించిన స్త్రీ గమ్యరాలైనయెడల (పిత్రుమాతృ భగిన్యాద్య గమ్యలలో జేరినది కానియెడల) దానికోరిక సఫలము చేయని పురుషుడును భ్రూణహత్యా పాతకియే యని ధర్మజ్ఞులు చెప్పుదురు. అని యీశ్లోకముల తాత్పర్యము. వివాహ నిబంధనములు వచ్చిన తరువాత ప్రాచీన కాలము ననుసరింప బడుచున్న ధర్మ ప్రవచనము లెన్నియో మహాభారతమున నున్నవి.

ఇట్లు కొంతకాలము గడువగా నుద్దాలకుడను మునికి శ్వేతకేతుడను కొడుకుండెను. అతని కాలమున స్త్రీ పురుషులకు భోగ్యభోక్త భావము మాత్రమే యుండి రహస్య తంత్రము వారి యుపాయము ప్రకాశముగనే యుండెను. ఒకనాడు నుద్దాలక శ్వేతకేతువులు చూచుచుండగనే యొక బ్రాహ్మణుడు వారి యింటికి వచ్చి ఋతుస్నాతయైన శ్వేతకేతుని తల్లిని, తీసుకొని పోయి నిర్భయముగా లోనికి దీసికొని పోవుచుండెను. కుమారుడు పిండుటకు కోపింపగా నుద్దాలకుడు

శ్లో॥ అనావృతాహి సర్వేషాం వర్ణానామంగనాభువి
యథాగావః స్థితాస్తాత స్వేస్వేవర్ణే తథాప్రజాః

అని చెప్పి శాంతపరచెను. శ్వేతకేతుడీ ప్రాచీన పద్ధతి నంగీకరింపక

శ్లో॥ వ్యుచ్ఛరంత్యాః పతింనార్యాః అద్యప్రభృతి పాతకః
భ్రూణహత్యా సమంఘోరం భవిష్యత్యసుఖావహం
(౨) భార్యాంతథావ్యుచ్చరతః కౌమార బ్రహ్మచారిణీం
పతివ్రతా మేతదేవ భవితా పాతకం భువి
(౩) పత్యానియుక్తాయాచైవ పత్నీ పుత్రార్థమేవచ
నకరిష్యతి తస్యాశ్చ భవిష్యతి తదేవహి

ఈ శ్లోకముల తాత్పర్యమేమనగా

పతినిదప్పి పరపురుషుని పొందిన స్త్రీకిని, కౌమార బ్రహ్మచారిణియు పతివ్రతయునైన భార్యయుండగా పర స్త్రీని పొందిన పురుషునకును కేవల సంతానార్థమై భర్త తన్ను నియోగించిన యెడల నతని యాజ్ఞను నెరవేర్పని భార్యకును భ్రూణహత్యా తుల్యమగు పాతకము సంభవించును అని

దీనిని బట్టి శ్వేతకేతుని కాలమునకే గాంధర్వ వివాహ మేర్పడినట్లూహింప దగియున్నది. తన్మూలమునకే స్త్రీ పురుషులకు నేకభార్యా పతిత్వ మేర్పడి యుండెను. దానికే యాధారముగా గొన్ని కట్టుబాటులు నియమములు నేర్పడినవి.

ఈ నియమములు నాచరణము లోనికి వచ్చిన పిమ్మటగూడ స్త్రీలు ఋతుకాలమునందు మాత్రమే పతికి లోబడి యుండవలెను. తదితర కాలమున వారు స్వతంత్ర విహారము చేయుట కభ్యంతరము లేదని భారతమునందే చెప్పబడినది.

శ్లో॥ ఋతావృతౌ రాజపుత్రి స్త్రియా భర్తా పతివ్రతే
నాతివర్తవ్య ఇత్యేవం ధర్మం ధర్మవిదోవిదుః
శేషేష్వన్యేషు కాలేషు స్వాతంత్ర్యం స్త్రీకిలార్హతి

భారతాదిపర్వము పాండురాజ వచనము

పై చెప్పబడిన యభిప్రాయముల నన్నిటిని బట్టి యాలోచించి చూడగా ప్రకృతమున స్త్రీ పురుషుల కుదిర్చ జ్ఞాతులకు నతనే స్వాతంత్ర్య ప్రధానమైన సంభోగ సంబంధము మాత్రమే యుండెననియు తరువాత నా సంబంధమే యనవసరము బట్టి పోష్యపోషక భావ ప్రధానముగా నేర్పడి యుండెననియు పిమ్మట నే సంతాన ప్రధానమైన వివాహ బంధ మేర్పడియుండెననియు గ్రహింపవలసి యున్నది. స్త్రీలకు ప్రతిమాస ప్రవృత్తమగుచున్న రజోదర్శ నారంభదినము మొదలు ౧౬ దినములు మాత్రమే ఋతుకాలమగును. అందు నాలుగింటిలో మొదటి ౪ దినములును స్త్రీలు సంభోగార్హులు కారు. మిగత ౧౨ దినములలో...

చందాదారులకు మంచితరుణము!   త్వరపడుడు!!

గోలకొండ సంచిక

ఇంకొక ౫ మాసములకు మా పత్రికయొక్క ౨వ సంవత్సరము ప్రారంభమగును. అప్పుడు ప్రత్యేక సంచిక యొకటి వెలువడును.

౧౦౦ పుటలకు పైగా నుండును. అనేక చిత్ర పటములతో నుండును. సుప్రసిద్ధ పండితులు వ్రాయుదురు. వ్యాసములు, శాస్త్రచర్చ, పద్యములు, కథలు, చారిత్రిక పరిశోధన విషయములుండును.

చందాదారులకు ౧౦ అణాలు మాత్రమే.   ఇతరులకు ౧ రూపాయలు.

ప్రకటనలు పంపువారిప్పుడే పంపుడు.   ప్రకటన ధరలు చాల చౌక.

వివరములు తెలిసికొన గోరువారు—   మేనేజరు
గోలకొండ పత్రిక
హైదరాబాదు.
అని వ్రాయుడు.

నగుసంభోగమే గర్భధారణా హేతువగు చు న్నది. కావున నీ ఋతుకాలమున మాత్రము పరపురుష సంభోగము నిషేధింపబడియెను. తదితర కాలము నందు సంభోగము కేవల సుఖానుభవమాత్ర ఫలమే కావున నది వారి యిచ్ఛాధీన మగుచుండెను. ఇట్టి నిబంధనలకు లోబడిన వివాహమును మనము సంతాన ప్రధాన వివాహ మనవచ్చును. ఇది శ్వేతకేతుని కాలమునుండియే యేర్పడినది. ఉద్దాలక శ్వేతకేతులు వేద ద్రష్టలైన ఋషులు, వీరి కాలము నమారగ ౪౦౦౦ సంవత్సరములకీ వెలిదిగాను. ఇట్టి నియమములులేని పూర్వకాలమున నైతేను స్త్రీ పురుషులలో నరుంధతీ వసిష్ఠులవలెను, సీతా రాముల వలెను, శుద్ధ చరిత్రులు గాని, లేక పోలేదు. కాని యీపద్ధతి నిబద్ధమై యుండలేదు.

శ్వేతకేతు నియమములు ప్రవర్తిల్లు కాలమున నే వివిధ స్మృతులు ఏర్పడియుండెను. వాని తర్వాతి కాలమునకు గట్ట కడపటిదగు పరాశరస్మృతి యేర్పడినది. దీనితో స్త్రీపురుషుల దాంపత్య సంబంధము నిర్ణీతమైనది. ఈ స్మృతి రమారమి ౧౫౦౦ సంవత్సరములకు వెనుక నాటిదనవచ్చును. ఇందు రజోదర్శనానం తర వివాహము, పూర్ణముగా ఖండింపబడినది. అందుకు గారణముగా నా కాలమునందలి ఋతుమతీ వివాహ ములోని లోపము నీక్రింది శ్లోకమున నిట్లు చెప్పబడినది.

శ్లో॥ నీదంతిచాగ్నివర్ణా్రణి గురుపూజా ప్రాశ్యతి
తమార్యశ్చ ప్రమాయంతే తస్మిన్ కాలే యుగసిదా
ఇందు. గన్యలే ప్రసవించుచున్నారు. అని చె
ప్పబడినది. ఈ లోపము రజోదర్శనానంతర వివాహమూలకముగా వచ్చినదే కావున "కాస్మృతికర్త.

శ్లో॥ అష్టవర్షా భవేత్ గౌరీ నవవర్షాతు రోహిణీ
దశవర్షా భవేత్ కన్యా అతఊర్ధ్వం రజస్వలా
ప్రాప్తేతు ద్వాదశే వర్షే యః కన్యాం న ప్రయచ్ఛతి
మాసిమాసి రజస్తస్యాః పిబంతి పితరో నిశం
మాతా చైవ పితా చైవ జ్యేష్ఠ భ్రాతా తథైవచ
త్రయస్తే నరకం యాంతి దృష్ట్వా కన్యాం రజస్వలాం
యస్తాం సముద్వహేత్ కన్యాం బ్రాహ్మణో మద
మోహితః
అసంభాష్యో హ్యపాంక్తేయః సవిప్రో వృషలీపతిః

అని శాసించెను. స్త్రీ పునర్వివాహ పద్ధతిని నైతమితడే నిర్మాణించెనవచ్చును.

శ్లో॥ నష్టే మృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే.

అని యీ పంచవిధాపదల యందు. స్త్రీకి జన స్వంసాంగార్హత యున్నదని నిరూపించెను.

శ్లో॥ మృతేభర్తరి యానారీ బ్రహ్మచర్యవ్రతే స్థితా
సామృతా లభతే స్వర్గం యథాతే బ్రహ్మచారిణః

అని మృతభర్తృక బ్రహ్మచారిణియై యుండుట యే శ్రేయస్కరమని స్థిరపరచియున్నాడు. అనగా మృతభర్తృక వివాహము ధర్మ విరుద్ధముగాదు న్నను, శిష్టాచారము గాదని యితని తాత్పర్యము. ఇతర వివాహ పద్ధతుల వలన ననేక సంకటముల నను భవించియే భారతీయులు, "కలౌపారాశరా స్మృతాః" అని దానిని బరమ ప్రమాణముగా స్వీకరించిరి. పరాశరుని సిద్ధాంతము మన మంగీకరించుటకు వీలు గాదు. ప్రాజ్ఞులున్న యెడల వసిష్ఠస్మృతి ననుసరించి

శ్లో॥ పాణిగ్రాహే మృతే బాలా కేవలం మంత్రసం
స్కృతా
సాచేదక్షతయోనిస్స్యాత్ పునస్సంస్కారమర్హతి

అనువచనము నాచరణలోనికి దేచ్చును

రజస్వలానంతర వివాహము కర్తవ్యము. ఋతుమార్యశ్చ ప్రమాయంతే అను విపరీతము రాకుండ నట్టి తగిన నియమముల నేర్పఱచి కొనియట్లే తను కన్యలకు వివాహము చేయవచ్చును. వారిని దొంగా చారు కన్యా గుణములలో ముఖ్యమైన అక్షత యోనిత్వమును, బాటించి పెండ్లాడవచ్చును.

వివిధ విషయములు

భారత యువకసంఘమునకు ౫౦,౦౦౦ రూప్యముల విరాళము

భారత యువకసంఘమునకు సాహిత్యశాఖగా నుండునట్టియొక జాతీయ విశ్వవిద్యాలయమునకు స్థాపించుటకుగాను రూ ౫౦,౦౦౦ లను ఒక ధనికుడగు వర్తకుడు సాధూ వస్వానిగారి స్వాధీనములో నుంచియున్నాడనియు, మరి రూ ౫౦,౦౦౦ లను గూడ మున్ముందు యివ్వ నుద్దేశించి యున్నాడనియు. అతనిపేరు ప్రకటింపబడుట కిష్టపడకున్నాడనియు, భారత యువక సంఘ కార్యదర్శిగారు వ్రాయుచున్నారు

గాంధి ఆశ్రమమునందు అరెస్టులు

కాశిలో జనవరి ౧౫వ తేదిన కాశీ విద్యాపీఠమునందున్న గాంధి ఆశ్రమము, విద్యాపీఠమునందు పోలీసువారు చొరబడి పూర్తిగ వెదకిరి. ఆశ్రమాధికారులగు అనిల చంద్రగారిని అరెస్టుచేసిరి ఖద్దరు షాపులోని కొన్ని ఉత్తరముల మాత్రమే తీసికొని పోయిరి ఇంకేమియు దొరకలేదు. జతీంద్రనాథ్ బెనర్జీయను సి. ఐ. డి. ఉద్యోగిపై యీమధ్య తుపాకులు పేల్చబడిన సందర్భమున పోలీసువారీ పనిచేసిరని తెలియుచున్నది.

ఇర్విను ప్రభువుగారి రాజినామా

ఇర్విను ప్రభువుగారికి బర్కెన్ హెడుగారికి సరిపడకుండ లేనందున ఇర్వినుగారు రాజీనామా నిత్తురనియు, వారిస్థానే సర్ జాన్ సైమనుగారు, వీరు చేయుబడి నియమింప బడుదురనియు లండనులోని డెయిలీ హెరాల్డు పత్రిక వ్రాసియుండెను. అవిషయము అబద్ధమని టైమ్సుఆఫ్ ఇండియా దక్షిణ విలేఖరి తెలుపుచున్నారు

లిమలిత్‌గో ప్రభువుగారు వ్యవసాయ సంఘముపక్షమున పని ముగిసినపిమ్మట ఇర్వినుగారి స్థానే వైస్రాయిగా నియమింప బడుదురని ఇండియను డెయిలీ హెరాల్డుపత్రిక నేడు ప్రకటించుచున్నది.

ఇర్విను ప్రభువుగారు యింతలో పని వీడునని వార్త ఢిల్లిలో ఎవ్వరును విశ్వసింప జాలకున్నారు.

బొంబాయిమిల్లు పనివాండ్ల సమ్మెలు

జనవరి 16:— నసాసూను మిల్లులలోని సమ్మెదారులలో కొందరు రెండుఫ్యాక్టరీలమీగ దాడిచేసి అల్లరిచేసిరి పోలీసువారువచ్చి అల్లరిగుంపును తరిమివేసిరి. దాడులవ్యూహములలో వారి ఉద్దేశమేమనగా మిల్లులలో ఇంకను పనిచేయుచున్న వారినికూడా వచ్చి తమ సమ్మెలో చేరవలయుననుటయే.

స్ప్రింగు మిల్సులోని పనివాండ్లు సమ్మెను గించి పనిలో చేరినను సాసూను మిల్లుల పనివాండ్లు ఇంకను సమ్మెను సాగించుచునే యున్నారు.

స్ప్రింగు మిల్సులోని మిగత ౬00 మంది పనివాండ్లును తిరిగి పనిలోనికి వచ్చుటవల్ల ౯ మిల్లులలో కొక మిల్లులోను సమ్మెముగిసినది. మిగిలిన మిల్లుల పనివాండ్లింకను సమ్మె సాగించుచున్నారు.

ముస్సోలిని, కల్బ్రియప్రభువుల ద్వంద్వయుద్ధము

లండన్, జనవరి ౧౫:— ఇటలీలో నిరేవాశనములమీద ముస్సోలిని ముద్రణచేయుటకు ఇటలీ రాణి అంగీకరించి తన కొడుకగు యువరాజును, అల్లుడగు కల్బ్రి ప్రభువును పంపెను. ముస్సోలినిగారు యువరాజును పరాభవ సందర్భమున మాటలతో లనాదరించెను. దానిని సహింపలేక ఇటలీరాజు అల్లుడగు కల్బ్రిప్రభువు ముస్సోలినిగారిపై కసిదీర్చుకొని బుద్ధిచెప్ప నిశ్చయించుకొని యువరాజునిర్ణయించిన పిదప ముస్సోలినిగారిపై లేచి ఆటువంటి మాటలు మాయనిలవని కత్తిచూపెను ముస్సోలినిగూడ కత్తి దూసిపోరిరి. కల్బ్రి ప్రభువే గెలిచెను. అతని కత్తి ముస్సోలిని వామపక్షస్థలమునతగిలి, ముస్సోలినిగారు ఇనుపక వచనమును ధరించుటచే, అది విరిగిపోయెను ఆ విరిగిపోయిన కత్తిని ముస్సోలినీ ముఖమున విసరివేయ గడ్డమునకు గొంతుకకుతగిలి గాయముల తగిలెను ఆస్పత్రిలో ముస్సోలిని గారున్నారు. విజేతపండా, ఇకపోయని కల్బ్రి ప్రభువు నుడివెను.

సర్ జాన్ సైమనగారు

రాయలు కమీషను ప్రెసిడెంటగు సర్ జాన్ సైమనుగారు ఇంగ్లండులో తన ఏకాంతప్రాక్టీసును విడిచిపెట్టుకొనుచున్నారు. వీరికి సంవత్సరమునకు ౫౦ వేల పౌండ్లు అనగా ౬ లక్షల రూపాయిల ఆదాయ ముండెడిది వీరు ముఖ్య ప్రాముఖ్యమగు కేసులలో పనిచేసియున్నారు తిలకు గారికిని వేలంటైను చిరోలుగారికి జరిగిన దావాలో ౫ంకరన్ నాయర్, ఓడయ్యరు తగాదాలోను వీరు పాల్గొనియుండిరి.

శ్రీ శ్రీ ఎడ్వర్డు చక్రవర్తి — భారతీయులు

ఏడవ ఎడ్వర్డు చక్రవర్తిగారికి భారతీయులనిన అపరిమితమగు ప్రేమయు, అనన్యము వైస్రాయి. ఎక్జిక్యూటివ్ కౌన్సిలుకు లార్డు సింహాగారిని నియోగించు అవసరమున ఎంతయో ప్రతికూలముగ వ్యవహరించిరి భారతీయులను వైస్రాయి కౌన్సిలులో నియోగించుట „భారత సామ్రాజ్యమును బ్రిటిషువారి పరిపాలన క్రిందనుంచు విషయమున యెంతయో హానికరమని" నుడివిరి కాని ఇంగ్లీషు కాబినెట్టువారు పట్టు పట్టుటచే గత్యంతరము లేక సింహాగారి నియోజనమును సమ్మతింపవలసి వచ్చెను ఇంతేగాదు „నేను ఈ విషయమును తీవ్రమగు పూర్వాచార యభిప్రాయము అగలిగియున్నాను. మొన్ననే ఇండియా కేగి తిరిగివచ్చిన నా కుమారుడు (ఇప్పటి విధవజార్జి) నాతో సంపూర్ణముగ ఏకీభవించుచున్నారు" అని నుడివిరి.

బెనారెసు తీర్మానము, బ్రిటిషువారిని కలతబెట్టుట

సైమను కమిషనుకు వీనుకోలు మిక్కిలి యాడంబరములో నొసగవలెనని మొట్టమొదట ప్రయత్నములు జరిగెను. కాని ప్రస్తుతపు భారతదేశ భావ వైఖరి గమనించి యీ ప్రయత్నమును మానివేసిరి. కాని కొందఱు ఆటుల్ చంద్ర చాటర్జీ, డాక్టరు పరంజపే వంటి ప్రభుత్వపు బంట్లు లార్డు సైమను గారి కొరకు విందు కొలువిందు నొసగిరి ఇది రహస్యముగా జరిగెను. బెనారెసు వార్తాలు తీర్మానము బ్రిటిషు ప్రజలకు నొప్పు కలిగించు చున్నది యువరాజుగారు భారత దేశమునకు విచ్చేసినప్పటి వార్తాలు యింకను హృదయ పూర్తిగ మరచిపోలేదు.

సనాతనధర్మ మహాసభ

అలహాబాదులో యీనెలగద మండి ౨౦కి మహా జగద్గురు శంకర పీఠాచార్యులు, పండితులు సనాతన ధర్మావలంబికులును, మదనమోహను మాలవ్యాగారు వార్షికముల నంపిరి

బొంబాయి యువక మహాసభ

ఈ సభ బొంబాయి నగరమున కౌవాస్జీ జహాంగీర్ హాలులో ౨౧, ౨౨ తేదీలలో జరుగును. శ ఆహ్వానించిన ప్రతినిధి కొనవచ్చును ౧ రూపాయి చందానిచ్చిన ఆహ్వాన సంఘమున సభ్యుడ కావచ్చును

కాంగ్రెసువలన రైల్వేలాభము

డిశంబరు 31 తేదిలో అంతమయ్యే వారమునందు కాంగ్రెసు, ఖాదీ ప్రదర్శనము, మున్నగు సభలు మదరాసులో జరిగినందున ఎం. ఎస్. ఎం. రైల్వే కంపెనీ వారికి మామూలుకన్న రూ 80789 ఎక్కువరాబడి వచ్చెను 98 ప్రత్యేకరయిళ్లను నడిపించిరి. రానుపోను టిక్కట్లు చవుకధరల కివ్వుటచే రాబడి తక్కువయ్యెను. లేకున్న యింక యెక్కువ యుండెడిది

మరాట్టాసంపాదకునికి కఠినశిక్ష

పూనా, జనవరి 17:— "మరాటా" యను వారపత్రిక సంపాదకుడగు గోఖలేగారికి ప్రింటురునకు రాజద్రోహము నేరముపై ౩ సం కఠినశిక్ష విధించిరి. సార్వభౌమునిపై యుద్ధసన్నాహము చేసెనను నేరముపై ముద్దాయి నిర్దోషుని వారి తీర్మానించిరి.

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా. అట్టిముఖ్యవస్తువు రోగ నివారణమై దోష నివారణమై గాంచుట కనుక రెండ్లు కన్నులకు విశేషమే కదా

అవి మీ యారోగ్యతకెంత హేతు భూతములో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చాళ్వారము సంధించునటుండి అతిత్వరగ నలిపి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నివృత్తించు మందు యేది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద ప్రఖ్యాతితో దొరకును.

రావల్ సులోచనములు కంపెని,
దేవుడి స్ట్రీటు, సికింద్రాబాదు

గోలకొండ పత్రిక
ప్రభవ సం॥శ్రీ పుష్య బ॥ ౧౪
శనివారము

బెనారసు తీర్మానము

హిందూ దేశమందలి కలహములకు మతములపై యాధారపడి, బహిష్కరణోద్యమము విఫలమగునని యూహించి, బ్రిటిషు ప్రభుత్వమువారు సైమను కమిషనుపై భారతీయుల నియోగింపరైరి. "హిందూ మహమ్మదీయుల కలహముల వలన ముస్లిములకు పట్టింపు గట్టిగ నుండును; ఇదిగాంచి హిందూ మహాసభవారు హరతాళమును, బహిష్కారమును సాగించరు; ఈ రెండు సంఘములు సహకారము లేని దే కాంగ్రెసువారి హడావుడి యంతయు వ్యర్థము; ఇండియా ప్రభుత్వము, యూరోపియను సంఘము, సిమ్లా జాతులు తప్పక కమిషనుకు తోడ్పడెదరు. అందుచే పూర్తిగ తెల్ల కమిషను నియోగించుటయె నెట్టి నెపుడును తగును" ఇవ్విధముగ నుండెను వారి యాలోచన వైఖరి. మద్రాసు కాంగ్రెసు బహిష్కార, సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానములు కూడ వారి బ్రుద్ధి నమ్మకము తొలగింపలేదు. లార్డు బర్కెన్‌హెడ్, భారతీయుల బహిష్కారపు బెదరింపులకు తన్ను క్యాబినెట్ ప్రభుత్వము లొంగదని చెప్పి, అఖిలభారత శాసన సభ సభ్యులును పసిచేసి, హిందూదేశ రాజకీయముల బాగుగ గుర్తెఱిగిన, సర్ ఫ్రెడరిక్ వైటు గారును ఈ యాందోళనము మంతయు బూటకమనియు, బహిష్కారము వ్యర్థమనియు జోస్యము చేసిరి. ఈ యుద్యమము భారత జాతి కంతటను సంబంధించినది కానియు ఎవరో కొంతమంది భారతీయ నాయకుల చదరంగపు యెత్తనియు, యూరోపియను సంఘమువారు ప్రకటించిరి. కాని యీ సుఖ స్వప్నము లన్నిటిని బెనారసు నవంబరు వేషము, తీర్మానము పటాపంచలు చేసినవి. దుస్తరమని తలపెట్టిన హిందూ ముస్లిము మైత్రి కుదిరినది, అసంభవమని తలచిన సర్వ రాజకీయ పక్షములం సఖ్యము పొసగినది; కేవలము మాట్లలాడెంబరమని తలచిన బహిష్కారము కార్యరూపమున బరిణమించు చున్నది. తత్ఫలితముగ ఇంగ్లండులో ప్రజాయందు కొలవ రము జనించినది. యువరాజుగారి భారతయాత్ర సందర్భమున జరిగిన హరతాళము మరల జరుగునా యని గుసగుస లాడు చున్నారు.

యువరాజు రాక సందర్భమున సాగించిన హరతాళమును, నేడును సాగింతురా యని బ్రిటిషువారింకను సంశయించుచు ప్రశ్నించు చున్నారు. నిస్సంశయముగ, ద్విగుణితోత్సాహముతో, పట్టుదలతో హరతాళము సాగింతుమని భారతీయులు బదులుచెప్పవలసియున్నది. బ్రిటిషువారిని వేడుకొని సంపాదింపగల హక్కులేవియు లేవని గతశత వత్సరముల చరిత్ర విశదపఱచుచున్నది. ఇంతవఱకు భారతీయుల కేవయిన స్వత్వములు సంక్రమించినవో నవి కేవలము భారతీయుల ఒత్తిడి వలన గలిగినవి. ఆ మాట్యు యని వేడిన బిచ్చదాతలు కారు బ్రిటిషువారు. కాన భారతభూమి విముక్తి ప్రజాశక్తిపైననే యాధారపడి యున్నదని యందరు గ్రహింపవలెను. భారతీయులందఱు కొక్కసారిగ లేచి, అంతర్విభేదముల మఱచి, స్వల్పలాభముల ద్రోసిపుచ్చి, స్వరాజ్యమును గర్జించినచో సైమను కమిషనుగాదు బ్రిటిషుపార్లమెంటు కాదు బ్రిటిషుసామ్రాజ్యమంతయు దిగివచ్చినను, స్వరాజ్యము నాపజాలదు. ఇట్టిది ప్రజాశక్తి మహిమ.

ఈ శక్తియొక్క యంకురములిప్పుడే దేశమందలి వివిధప్రాంతముల నంకురించినవి. బీహారునందును మధ్యరాష్ట్రమందును కాంగ్రెసు సభ్యులు శాసన సభలనుండి వెడలి వచ్చిరి. హిందూమహాసభ, ముస్లిం సమితి బహిష్కార తీర్మానముల గావించినవి. భారతీయ వర్తకులు, భూస్వాములు బహిష్కారమునామోదించిరి. బొంబాయి కార్మికులు హరతాళమును సాగింప బూనికొనిరి. కాశీ సర్వపక్షసభా వేళ యీసంకల్పమును దృఢపఱచినది. మాళవ్యా, అన్సారీ, అబ్దుల్ కలాం ఆజాద్‌గార్లీ సంకల్పమును సుస్థాపితము జేసి, ప్రజలను సంసిద్ధపఱచుటకు ప్రచారము ప్రారంభించుచున్నారు. ఇంకనైనను బ్రిటిషువారు మేల్కాందురా? బహిష్కారమును ప్రభువు భారతీయుల దృఢసంకల్పమును గ్రహింతురా?

సుజాత డిసెంబరు సంచిక

(ఒక విద్యాభిమాని)

హైదరాబాదు నుండి గత జనవరి నుండి వెలువడుచున్న ఈ మాసపత్రిక డిసెంబరు సంచిక కొంచెము ఆలస్యముగ, జనవరి మధ్యమున వెలువడినది. ఆలస్యమునకు కారణము స్వంత ముద్రణాలయము లేకపోవుటయే. ఇకపై సకాలమున ప్రచురింపబడునట్లు వారు సంచికతో ప్రకటించిరి. ఈ సంచిక తప్ప జనవరి నుండి ప్రతి మాసపు సంచిక ఆ మాసములోనే వెలువడునని తెలిపినది.

ఈ సంచికలోని ముఖ్య వ్యాసములు, అద్వైతమును పెద్దనార్యుడు వివిధ యా మనునది విఖ్యాత పండితులగు శ్రీ శేషాద్రిరమణ కవుల ఎలన రచింపబడిన ఇది శోధనా పూర్వకముగ నున్నది. "ఔరంగజేబు బాల్యము" అనునది మొగలు సామ్రాజ్య సంబంధమగు చరిత్రాంశముల ఆధారముపైన వ్రాయబడి చాల మనోహరముగ నలరారుచున్నది. తెనాలి రామకృష్ణ కవిని గూర్చిన డాక్టరు వి. వి. రమణయ్యగారి వ్యాసమును, రామమూర్తిగారి శశిరేఖ విమర్శనము హృద్యములై యొప్పుచున్నవి. వైశ్వతిపతి ముసునురి గురించి, శ్రీ శర్మగారి వ్యాసము పురాతన భారతీయ జీవితములగును యూపులలో ప్రవర్తించుచున్నది. ఎప్పటివలె హైదరాబాదు నందలి ఆంధ్ర పరిశోధక సంఘము వారి నాణెముల శాసనము పరిశోధనా వాఙ్మయమున వెనుకబడి పోయిన నభివృద్ధి నొందగూడునను మనోహరమగు కథయొకటి "వాఖిర్యమిట్లా కొరి"ని అనునది మానవస్వభావమునకు ప్రతిబింబితముగ నలరారుచు చదువరుల నాకర్షించుచున్నది. ఇటులేక ఎన్నియో హృద్యములగు పద్యములు గలవు. రెండు చిత్రములు నున్నవి. ముద్రణము మీద నిదియుమ్మయు పాఠకులకు ఆనందదాయకమగు వాఙ్మయమునకు సముచితముగ నున్నదనుట అతిశయోక్తి కాదు.

విద్యావిషయములందును సాధారణముగను, మాతృభాషా విషయమున ముఖ్యముగను వెనుకబడి యున్న నిజాంరాష్ట్రములోని యాంధ్రదేశమున నిట్టి సుందరమగు పవిత్ర మాసపత్రికను ప్రకటించుటకు సాహసముగ ఆంధ్ర జాతిని ప్రోత్సహించుచున్న కార్యనిర్వాహకుల ప్రోత్సాహము ఆంధ్రుల కీ క్షేత్రము మాసపత్రికల కంతగా సాధ్యమగును కాదనువారలకు ఉపయోగమైన విషయము. అట్టివారు ఈ జాతి గతి నవలోకించి నిరంతరాయముగ నడచునది, దీని యందలి వత్సరమును మరింత ప్రోత్సాహకరముగ దీని సహకారమును కోరుచున్నాము. దేశాభిమానులు ప్రోత్సహించెదరు గాక!



స్థానిక వృత్తాంతములు

ఉస్మానియా మెట్రిక్ పరీక్ష నిబంధనములు

౨౫ మెహరు ౧౩౩౮ వ ఫసలీలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కార్యాలయమునుండి వెలువడిన ఉత్తరువు ప్రకారం ఉస్మానియా మెట్రిక్ పరీక్షకు [illegible] (Private) ప్రైవేటుగా [illegible] పరీక్షకుల మాసనములు ఉస్మానియా ఉన్నత [illegible] శాలలలో పరీక్షకుకుంచ బడవలెను. ఈ ఉత్తరువు ౧౩౩౮ వ ఫసలీనుండి గాక ౧౩౩౯ వ ఫసలీనుండి అమలులోనికి తేబడును.

అష్రాఫ్ బల్గా అవ్వల్ తాలూకాదారు వారి కచ్చేరి

అష్రాఫ్ బల్గా అవ్వల్ తాలూకాదారు వారికి [illegible] దినముల [illegible] మంజూరు చేయబడినది

కేంద్రన్యాయస్థానము

మునిసిఫ్ బీదర్ మౌల్వీ మహమ్మద్ నూరు అలీ గారికి ఒక నెల సెలవు [illegible] నుండి [illegible] ౩౨ వ [illegible] ఇవ్వబడినది. వారి స్థానమున మౌల్వీ మనూరు అలీ బి ఏ, యల్ యల్ బి, గారు తాత్కాలికముగా నియమింపబడినారు.

మహారాజ బహద్దూరు గారు

మహారాజ సర్ కిషన్ ప్రసాద్ బహద్దూరుగారు [illegible] ప్రయాణము [illegible] పర్యటనము [illegible] (౨౦) ఇస్ఫందారు [illegible] స్వస్థానమునకు వచ్చెదరని తెలియుచున్నది

ప్లేగు

హైదరాబాదు [illegible]లో ప్లేగు గత వారంనుండి చాలా అభివృద్ధి నొందుచున్నది, మునిసిపల్ రిపోర్టు [illegible] వారము [illegible] మంది వ్యాధిగ్రస్తులు [illegible] మంది [illegible]

నవాబు వలీఉద్దౌలా గారు

సైనిక శాఖామాత్యులగు నవాబు వలీ ఉద్దౌలా బహదూర్ గారు పర్యటనార్థమై [illegible] వెడల నున్నారు.

ఒక మోసము

ఒక బ్రాహ్మణుడు, [illegible] బాలికా [illegible] ఉపాధ్యాయుడుగానున్న శ్రీ [illegible] తన పేరు రామస్వామియని చెప్పి వారి [illegible] కుమారుని [illegible] పెద్ద [illegible] తీసికొని రమ్మన్నారని మోసగించికొని పోయి, [illegible] ఒకచోట బాలిక మీద [illegible] ఇప్పుడే వచ్చెదనని చెప్పి పారిపోయె [illegible] పోలీసువారు [illegible] విచారించుచున్నారట. [illegible]

విశేషములు

చికాగోలో స్త్రీలకంటె పురుషులు మూడు రెట్లు ఎక్కువగ ఆత్మహత్యలు గావించుకొనుచున్నారట. వేయి ౧కి ౩౭ మంది ఆత్మహత్యలు గావించుకొనుచున్నారట. ఎక్కడ బందిపోటువలన హత్యలు ఎక్కువగ నున్నవో అచ్చట ఆత్మహత్యలుకూడ హెచ్చుగ నున్నవట.

భూమిలో సొరంగము

కలకత్తాలోని స్ట్రాండు రోడ్డువద్ద భూమిలో త్రవ్వుచుండగా నొక పెద్ద సొరంగము కన్పించినది [illegible] గోడల బదులు ఇనుప [illegible] నేలలో పెట్టుటకై ఇంజనీర్లు ప్రయత్నించుచుండగా ఒక [illegible] అకస్మాత్తుగా ౧౦ అడుగులు నేలలోనికి దిగిపోయెను. లోపల ఏమి ఉన్నదో తెలిసికొనుటకై యొక పనివానిని దింపిచూడగా నేల క్రింద నొక సొరంగ మేర్పడి యుండెను. [illegible] సొరంగ మార్గము [illegible] పూర్వకముగా నుండెను [illegible] ఈ ప్రదేశమందు పూర్వము [illegible] యుండినదని [illegible] ఈ సొరంగము [illegible] రహస్య [illegible] కోటలోనికి [illegible] [illegible]

స్త్రీవిద్యా మహాసభ

(విలేఖరి)

అఖిల భారత మహిళా విద్యామహాసభకు అనుబంధముగా హైదరాబాదున ఏర్పడి యున్న ప్రాంతీయ సంఘమువారి వలన నొక మహిళాసభ సమావేశమైనది. [illegible] విద్యావిభూషితలగు [illegible] నవాబు హైదర్ [illegible] మహారాజా [illegible] రుస్తుంజీ (కరోడ్గిరి ఖాజా) గారి సతీమణి, [illegible] మీర్జా [illegible] గారి సతీమణి, [illegible] అమ్మగారు ఇంకను పలువురు [illegible] బాలికలకు [illegible] [illegible] చేయ బడినది

ఇంతటి గొప్పవారగు [illegible] బాలికల [illegible] స్త్రీల [illegible] శ్రద్ధతో [illegible] స్త్రీల [illegible] తీర్మానములను బలపరచుట [illegible]

[illegible]

[illegible] కాల్చబడినది? [illegible] అధికారుల [illegible] పోవుటకు [illegible] మాకు [illegible] నేల [illegible] [illegible]

టెలిఫోనులో మాట్లాడుచు మరణించిన [illegible]

న్యూయార్కులో [illegible] టెలిఫోనులో దూర ప్రదేశమునుండి మాట్లాడుచు మనిషి, [illegible] మనిషికి కన్పించు [illegible] ప్రదర్శనము గావించిరి. [illegible]

ఒక టెలిఫోను యంత్రము మీద చిన్న [illegible] కన్పించును [illegible] మాట్లాడు [illegible] దగ్గర టెలిఫోనులో మాట్లాడు మనిషి కన్పించెనట. [illegible]

[illegible] ఒక [illegible] సంగీతము పాడుచుండెను. [illegible] స్పష్టముగ [illegible] [illegible]

ఎవరెస్టు పర్వతారోహణము

పర్వతములలో కెల్ల హిమాలయ పర్వతములు [illegible] పర్వత శిఖరములలో [illegible] శిఖరము ఎవరెస్టు ఉన్నతమైనది. ఈ శిఖరము [illegible] గత మూడు నాలుగేండ్ల నుండి ప్రయత్న [illegible] [illegible]

యాంత్రిక మేధస్సు

ఆలోచన సలుపు ఎలక్ట్రిక యంత్రమొకటి చికాగో ఎలక్ట్రిక [illegible] మానవుడు [illegible] గణితముల [illegible] ఈ యంత్రమునకు "[illegible]" యని పేరు. [illegible] ఈ యంత్రము [illegible] [illegible] ఈ యంత్రము [illegible] గంటలలో [illegible] మెషీనులో [illegible]

ఇండూరు మహారాజుగారు

దేవాసు యువరాజుగారు

ఉదయపూరు వృద్ధ వివాహము

కల్యాణ సంస్థానము

అమీర్ అమానుల్లా

[illegible]

[illegible]

సర్వపక్ష సమావేశ తీర్మానము

[illegible]

ఆరోగ్య సూచనలు

[illegible]

ప్రయత్నావసరములు

పూర్తిచేయును.

[illegible]

[illegible]

[illegible]

హైదరాబాదు సైకిలు కంపెనీ

లిమిటెడ్.

[illegible]

[illegible]

REG. No. N. 46.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక

హైదరాబాదు

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.